BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ ఆదివారం-11, అక్టోబర్ - 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

## కేసీఆర్ పాలనలో బతుకంతా పచ్చగుండె



మిగతా 2లో..



# సీజేపీ ఆందోళనలపై ఉక్కుపాదం

- విమానంలోనే దీప్కే నిర్బంధం.. ఢిల్లీలో నలుగురు మాజీ సీఎంలు అదుపులోకి
- శత్రుదుర్భేద్య కోటగా జంతర్‌మంతర్.. దేశంలో సూపర్ ఎమర్జెన్సీ: విపక్షాల ఫైర్
- సీజేపీ ఆందోళనపై మోదీ సర్కార్ ఉక్కుపాదం
- దేశవ్యాప్తంగా 7 వేల మందికిపైగా అరెస్ట్



న్యూఢిల్లీ, అక్టోబర్ 10: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) శనివారం జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసనను కేంద్రం ఉక్కుపాదంతో అణచివేసింది. కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా బలగాలను మోహరించి నిరసనకారులను ఎక్కడికక్కడ నిర్బంధించింది. సీజేపీ నాయకుడు అభిజీత్ దీప్కే, నలుగురు మాజీ ముఖ్యమంత్రులు, యూట్యూబర్ ధ్రువ్ రాఠీతోసహా 7,000 మందికిపైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నది. నిరసనలకు కేటాయించిన జంతర్ మంతర్ ప్రాంతం శనివారం రోజంతా నిర్మానుష్యంగా కనిపించింది. నిరసనకారులను ఆ ప్రాంతానికి రాకుండా అడ్డుకునేందుకు రాజధానిలో 30,000 మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించడంతో పాటు వరుసగా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఈ పరిస్థితిని అత్యవసర పరిస్థితి(ఎమర్జెన్సీ) కంటే దారుణమైనదిగా అభివర్ణించాయి. సీజేపీ పిలుపునిచ్చిన నిరసనలో పాల్గొనేందుకు ప్రయత్నిస్తుండగా మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్(ఆప్), మమతా బెనర్జీ(టీఎంసీ),

మిగతా 3లో..

## సీఈసీ రాజీనామా డిమాండ్ మరింత ఉధృతం..



- సోమవారం భారీ నిరసనకు సిద్ధమైన ఇండియా బ్లాక్

హైదరాబాద్, అక్టోబర్ 10: వోట్ చోరీకి వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ కూటమి నేతలు ఇప్పటికే ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ఆందోళనను మరింత ఉధృతం చేసేందుకు కూటమి సిద్ధమైంది. అక్టోబర్ 12, సోమవారం ఢిల్లీలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టాలని ఇండియా కూటమి నిర్ణయించింది. సర్ ప్రక్రియను ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇదే సమయంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ అంశాలపై మరింత ఒత్తిడి

మిగతా 3లో..

## 3,296 కోట్ల రేడియల్ రహదారి టెండర్లలో భారీ కుంభకోణం

### ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, అక్టోబర్ 10: రూ. 3,296 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రేడియల్ రోడ్-2 టెండర్ల వ్యవహారంలో భారీ స్కామ్ ఉన్నదని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని జాతీయ రహదారి వరకు చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే టెండర్లలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. పనులను ప్యాకేజీలుగా విభజించి, ముందుగా నిర్ణయించుకున్న సంస్థలకే కట్టబెట్టారనే అనుమానాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. తకువ ధరకు బిడ్లు వేసిన సంస్థలను పకనపెట్టి, ఎకువ ధరలకు కోట్ చేసిన సంస్థలకు పనులు కేటాయించడంపై సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ శనివారం బహిరంగ లేఖ రాశారు. బుద్వేల్ వద్ద ఔటర్ రింగ్‌రోడ్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్-167ఎన్ వరకు 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి మూడు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30తో బిడ్ల దాఖలుకు గడువు ముగియగా, అక్టోబర్ 8 నాటికే సాంకేతిక మూల్యాంకనం, బిడ్డర్ల అర్హతల పరిశీలన, ఆర్థిక బిడ్ల పరిశీలన, కేటాయింపుల ప్రక్రియ పూర్తయినట్టు సంబంధిత పత్రాల్లో పేరొన్నారని వెల్లడించారు. సెలవులు మినహాయిస్తే కేవలం ఐదు పని దినాల్లోనే రూ. 3,296 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించిన

మిగతా 3లో..

## సీజేపీ ఆందోళన ఒక ఫ్లాప్ షో

- బీజేపీ నేత సంబిత్ పాత్రా



న్యూఢిల్లీ, అక్టోబర్ 10: జంతర్ మంతర్ వద్ద నిరసనకు బయలుదేరిన వందలాదిమంది యువతను, పలువురు రాజకీయ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత ఆయన మాట్లాడారు. అల్లరి మూకలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమిదని ఆయన అభివర్ణించారు. బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంబిత్ పాత్రా మాట్లాడుతూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ శక్తులతో చేతులు కలిపి, దేశంలో అరాచకాన్ని వ్యాపింపజేస్తున్నారని ఆరోపించారు. ఓట్ల చోరీపై ఇండియా కూటమి చేసిన ఆరోపణలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తోసిపుచ్చలేదంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న సంఘటనలు, టీవీలు, సోషల్ మీడియా వేదికలలో కనిపిస్తున్న దృశ్యాలు వాస్తవ చిత్రాన్ని ప్రతిబింబించడం లేదని సంబిత్ పాత్రా అన్నారు.

## కరెంట్ లేదు.. ఇవ్వలేం!..

- పవర్ అక్కెరపడే పనుల్ని వాయిదా వేయాలి..
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



హైదరాబాద్, అక్టోబర్ 10: 'మున్ముందు విద్యుత్తు సమస్య తీవ్రమయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యుత్తు కొనుగోలుకు ఎంత ఖర్చు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. కానీ, మార్కెట్‌లో విద్యుత్తు అందుబాటులో లేదు. ఉన్న విద్యుత్తునే పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉన్నది. విద్యుత్తు ఆధారిత పనులను సాధ్యమైనంత వరకూ వాయిదా వేసుకోవడమే మేలు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యుత్తు సంక్షోభంపై చేతులెత్తేశారు. పరోక్షంగా రాష్ట్రంలో పవర్ హాలిడేను ప్రకటించారు. భవిష్యత్తులో విద్యుత్తు కోతలు తప్పవని సంకేతాలిచ్చారు. ఎల్ నినో, విద్యుత్తు కొరత, సాగు, తాగునీటి సంక్షోభంపై శనివారం సీఎం ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తు సంక్షోభంపై చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా సాగు, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్తు సమస్యల విషయంలో సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాలని స్పష్టంచేశారు. ఎల్ నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను ఎదురోవాల్సి వస్తుందని తెలిపారు. అవసరమైన అన్నిరకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్తు సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని సీఎం తెలిపారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్తును కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నదని, కానీ.. మారెట్‌లో విద్యుత్తు అందుబాటులో

మిగతా 3లో..

## ఎమర్జెన్సీ కంటే దారుణ పరిస్థితులు..

### ఢిల్లీ నిర్బంధాలపై ఏకమైన విపక్షాలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 10: చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) తలపెట్టిన నిరసన ప్రదర్శనపై భద్రతా ఆంక్షలు విధించడంతో శనివారం విపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. ఈ చర్యను 'ఎమర్జెన్సీ'తో పోలుస్తూ, ప్రభుత్వం భిన్నాభిప్రాయాలను అణచివేస్తున్నదని ఆరోపించాయి. ఢిల్లీలో ఆంక్షలు, సీజేపీ నేతల నిర్బంధంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పౌరుల ప్రాథమిక హక్కులను అణచివేస్తున్నందుకు బీజేపీ రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని కాంగ్రెస్ నేత పీ చిదంబరం హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితి 'ఎమర్జెన్సీ' కంటే దారుణంగా ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు.

మిగతా 3లో..

## ఇది యుద్ధ సన్నద్ధత తరహా మోహరింపు..

### శశిథరూర్



న్యూఢిల్లీ, అక్టోబర్ 10: ఇది 'ఇది యుద్ధ సన్నద్ధత తరహా మోహరింపు'గా ఆయన విమర్శించారు. అలాగే 250కు పైగా రైళ్లను, 45 మెట్రో సర్వీసులను రద్దు చేయడంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి 2 గంటలకు రాజధానికి వచ్చిన నేను గతంలో ఎన్నడూ లేని పరిస్థితిని చూశా. ప్రతి వంద మీటర్లకో చెక్‌పోస్ట్, కాంక్రీట్ అడ్డంకులు, ముళ్ల కంచెలు ఇవన్నీ ఎందుకు. ఇది కరెక్ట్ కాదు' అని వ్యాఖ్యానించారు.

### ఎమర్జెన్సీలోనూ ఇలాంటి అణచివేత లేదు : ప్రకాష్ అంబేద్కర్

సీజేపీ నిరసనకు బీఆర్ అంబేద్కర్ మనుమడు, వంచిత్ బహుజన్ అఘాడీ(వీబీఏ) అధ్యక్షుడు ప్రకాష్ అంబేద్కర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నిరసనలను అణచివేసేందుకు కేంద్రం తీరు ప్రజాస్వామ్య హక్కునకు ముప్పు తెస్తున్నదని విమర్శించారు. గతంలో ఎమర్జెన్సీ సమయంలోనూ ఇలాంటి అణచివేత జరగలేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం జైలుకు పంపినా పోరాటం ఆపొద్దని కోరారు.

## 'సర్' తీర్పును వెనక్కి తీసుకోవాలి





- సుప్రీంకోర్టును తప్పుదోవ పట్టించిన ఎన్నికల సంఘం
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాల గౌడ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: 'సర్' నిర్వహణపై ఈసీఐ నిర్ణయాన్ని సమర్థిస్తూ, 2026 మేలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు వెనక్కి తీసుకోవాలని సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ వి గోపాల గౌడ డిమాండ్ చేశారు. విచారణ సమయంలో ఎన్నికల సంఘం తప్పుడు సమాచారాన్ని అందించి, కోర్టును మోసగించిందని ఆరోపించారు. తీర్పులో రాజ్యాంగ విరుద్ధత

మిగతా 3లో..

## కాంగ్రెస్ మీటింగ్‌కు కరెంట్ షాక్

- మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా అంతరాయం
- కొద్ది నిమిషాలకే కరెంటు రావడంతో కొనసాగిన ప్రసంగం
- మంత్రి భట్టి ఉండగానే కరెంటు కట్
- సమావేశానికి వచ్చిన పార్టీ శ్రేణుల్లో విద్యుత్తు కోతలపై అసహనం



హైదరాబాద్, అక్టోబర్ 10: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిర్వహించిన సమావేశానికి కరెంటు కటకట ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా కరెంటు కోతలతో రైతులు, ప్రజలు అల్లాడుతున్నారని అనేకచోట్ల ఆందోళనలు, రాస్తారోకోలు, సబ్‌స్టేషన్ల ముట్టడి జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వానికి సాక్షాత్తూ కాంగ్రెస్ మీటింగ్‌కే కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం-నల్లగొండ-వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిని పార్టీ శ్రేణులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు

మిగతా 3లో..

## అభిజిత్ దీప్కే బృందాన్ని అదుపులోకి తీసుకున్న మహిళా పోలీసులు..



వివరాలు 2లో..

## భువనగిరి అరోరా కాలేజీలో కలకలం..

- విద్యార్థినుల ఫొటోలు, వీడియోలు లీక్..
- వైరల్ అవుతున్న ఆడియో కాల్!

వివరాలు 3లో..

## వామపక్షాల ప్రదర్శన ఉద్రిక్తం



- మింటో రోడ్డుకు చేరిన వామపక్ష శ్రేణులు
- హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్ నుంచి ఉజ్వల ప్రదర్శన
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్
- పలువురికి గాయాలు

మిగతా 6లో..

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com

# తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి అండగా కేటీఆర్..



## 10 లక్షల ఆర్థిక సాయం అందజేత..!

హైదరాబాద్, అక్టోబర్ 10: తెలంగాణ ఉద్యమకారులకు అండగా నిలుస్తూ, వారికి ఆపన్నహస్తం అందించడంలో ముందుండే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఉదారత చాటుకున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి ఆయన భారీగా ఆర్థిక సాయం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో అనారోగ్యంతో కన్నుమూసిన ఉద్యమకారుడు ఈదురు జనార్ధన్ ఫ్యామిలీకి రూ.10 లక్షలు అందించి అండగా నిలిచారు కేటీఆర్.తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న వేళ మేమున్నామంటూ బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోంది. ఇటీవల అనారోగ్యం మరణించిన ఉద్యమకారుడు ఈదురు జనార్ధన్ కుటుంబానికి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భరోసా ఇచ్చారు. అతడి ముగ్గురు ఆడబిడ్డల పేరిట ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించిన కేటీఆర్.., కుటుంబానికి రూ.లక్ష తక్షణ ఆర్థిక సహాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మహిళా నేతలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. శనివారం జనార్ధన్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పిన వారిలో మాజీ మంత్రి, మాజీ ఎంపీ మాలోతు కవిత, తదితరుల ఉన్నారు.

# గజ్వేల్ ఎమ్మార్వోపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, అక్టోబర్ 10: తమకు బ్రతుకుదెరువును ఇచ్చే వ్యవసాయ భూమి సమస్యను పరిష్కరించాలని తన కార్యాలయానికి వచ్చిన ఓ రైతన్నను గజ్వేల్ ఎమ్మార్వో స్వామి నువ్వు ఇంకా బ్రతికే ఉన్నావా.. పురుగుల మందు తాగలేదా..? అని నవ్వుతూ మాట్లాడి హేళన చేసిన విషయం తెలిసిందే. సదరు రైతు నా పరిస్థితి చూస్తే మీకు నవ్వు వస్తుందా అని అడిగితే ఆ ఎమ్మార్వో అహంకారంగా అవును వస్తది బరాబర్ వస్తది అని సమాధానం చెబుతున్న వీడియో నెట్టింట రౌండప్ చేస్తోంది.ఈ వీడియోపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఓ బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న ఎమ్మార్వో అన్నదాతను అవహేళన చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మనకు అన్నం పెట్టే రైతుల పట్ల ఇలాగేనా ప్రవర్తించేది.. అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఒక తోటి మనిషి (రైతు) పట్ల ఆ అధికారి ప్రవర్తించిన తీరు చూస్తుంటే.. వారికి మానసిక సమతుల్యత లోపించిందని చెప్పక తప్పడం లేదు. రైతు పట్ల ఎమ్మార్వో వ్యవహరించిన తీరు అత్యంత సిగ్గు చేటు. ఏమాత్రం ఆమోదయోగ్యం కాని విషయమన్నారు. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కేటీఆర్ డిమాండ్ చేశారు.రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్‌కు, ప్రభుత్వంలో పనిచేస్తున్న రెవెన్యూ యంత్రాంగానికి ఎలాంటి చిన్న చూపు ఉందో మరోసారి ఈ వీడియో చెప్పకనే చెబుతోంది. ఓ రైతు ఒక సమస్య వల్ల తన వ్యవసాయ భూమి, తన బ్రతుకుతెరువును కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆశ్రయిస్తే ఎమ్మార్వో అవహేళనగా నవ్వుతూ మాట్లాడుతూ తహసీల్దార్ స్వామి వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మార్వో వ్యవహారంపై సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

# కొడంగల్ నిర్వాసితులకు ఒక న్యాయం..



## వనపర్తి నిర్వాసితులకు మరో న్యాయమా? :

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

గోపాల్‌పేట, అక్టోబర్ 10 : : వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలో ని బుద్దారం లో రిజర్వాయర్ కోసం భూములు కోల్పోనున్న భూనిర్వాసిత రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం ఇవ్వాలని చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు చేస్తున్న దీక్షకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ఆయన మాట్లాడుతూ బుద్దారం భూ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. కొడంగల్ నిర్వాసితులకు ఒక న్యాయం వనపర్తి నిర్వాసితులకు మరో న్యాయమా? అంటూ ప్రశ్నించారు. బాధిత రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రైతుల పక్షాన పోరాటం చేస్తామని ప్రకటించారు.

# చిన్న జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు చేరువైన పాలన : మాజీ ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 10 : కేసీఆర్ ఆలోచనల నుంచి పురుడు పూసుకున్న చిన్న జిల్లాల ఏర్పాటుతో జిల్లా ప్రజలకు పాలన చేరువైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆవిర్భవించి పదేండ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుంచి మెడికల్ కళాశాల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 500 బైక్ లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ ఎదుట కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, అన్ని జిల్లా శాఖల కార్యాలయాలు జిల్లా కేంద్రంలో ఏర్పడడం వల్ల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్..

## 2 లక్షల విలువైన ఎండీఎంఏ స్వాధీనం..!



మొయినాబాద్, అక్టోబర్ 10: అక్రమంగా మారకద్రవ్యాలను తరలిస్తున్న ఇద్దరు యువకులను ఎస్ఓటి, షాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2 లక్షలు విలువైన ఎండిఎంఏ మాదకద్రవ్యాన్ని(13.97 గ్రాములు), మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. డ్రగ్స్ సరఫరా కేసుకు సంబంధించిన వివరాలను చేవెళ్ల జోన్ డీసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు.చేవెళ్ల ఎస్ఓటీ, షాదాబ్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు యువకులు డ్రగ్స్‌తో పట్టుబడ్డారు. వారిని శంకర్‌పల్లి మండలం మిర్జాగూడలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందిన మారం వంశీ రెడ్డి, బీరా ప్రవీణ్ కుమార్‌గా గుర్తించారు. వీరిద్దరు తరచుగా బెంగుళూరు నుంచి మాదక ద్రవ్యాలు తీసుకొచ్చి శంకరపల్లి, మోకిలా, కోకాపేట్, నానక్‌రాం గూడ ప్రాంతాల్లో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తుంటారు. ఇదే క్రమంలో శుక్రవారం వంశీ రెడ్డి, ప్రవీణ్ కుమార్ ఎండీఎంఏ డ్రగ్స్‌ను తరలిస్తూ షాబాద్ మండలంలోని నాగర్ కుంట చౌరస్తాలోని టీ టైం వద్ద ఆగారు. చేవెళ్ల జోన్ ఎస్ఓటి బృందం, షాబాద్ పోలీసులు సమన్వయంతో వ్యవహరించి క్లూస్ టీం సహకారంతో వీరిని పట్టుకున్నారు. రాత్రి 8:45 గంటలకు సాక్షుల సమక్షంలో వీరు నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి ఎండిఎంఏ మాదకద్రవ్యం 13.97 గ్రాములు, రూ. 3,500 నగదు, రెడ్‌మీ 5జీ మొబైల్ ఫోన్, కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు.అనంతరం విచారణలో డ్రగ్స్ సరఫరాలో మహమ్మద్ సోహైల్, మహమ్మద్ అజార్ అలియాస్ అస్లామ్‌లతో సహా మరికొందరు వ్యక్తులకు ఇందులో ప్రమేయం ఉన్నట్లు వంశీ రెడ్డి, బీరా ప్రవీణ్ తెలిపారు. దాంతో, మిగిలిన నిందితులను గుర్తించడానికి, దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకోవడానికి పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. చేవెళ్ల ఏసీపీ బి. కిసాన్ నిర్దేశనంలో ఐపీఎస్ యోగేష్ గౌతమ్ పర్యవేక్షణలో శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ జి. రుద్రవీర్, చేవెళ్ల డివిజన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎల్. సమరం రెడ్డి, మోకిలా క్రైమ్ బృందం ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. షాబాద్ సీఐ లక్ష్మిరెడ్డి, పోలీసులు చేపట్టిన ప్రాథమిక విచారణలో బెంగళూరులోని స్టీఫెన్ అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకొచ్చిన ఎండిఎంఏ గ్రాము ధర రూ. 3 వేలు ఉంటుందని నిందితులు తెలిపారు. సుమారుగా 14 గ్రాముల ఎండిఎంఏను వంశీ రెడ్డి, ప్రవీణ్‌లు రూ. 42 వేలకు కొనుగోలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. 'ఈ కేసులో స్టీఫెన్ అనే వ్యక్తి పాత్ర పై దర్యాప్తు చేస్తున్నాం. అతడి ఆచూకీ గుర్తించి చట్టం ప్రకారము తదుపరి చర్యలు తీసుకుంటాం. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశాం. ఇద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించాం' అని డీసీపీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మాదక ద్రవ్యాలను తరలించే యువకులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించిన సీఐ లక్ష్మిరెడ్డి, పోలీసు సిబ్బంది, చేవెళ్ల జోన్ ఎస్ఓటి టీంను అభినందించిన డీసీపీ కేసును ఛేదించిన పోలీసులకు రివార్డ్ ప్రకటించారు.

# అభిజిత్ దీప్కే బృందాన్ని అదుపులోకి తీసుకున్న మహిళా పోలీసులు..



న్యూఢిల్లీ, అక్టోబర్ 10 : జంతర్‌మంతర్ వద్ద నిరసనల కోసం విమానంలో ముంబై నుంచి ఢిల్లీ చేరిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, ఆయన బృందాన్ని మహిళా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే మగ పోలీసులకు బదులుగా మహిళా పోలీసులను మోహరించడం ఢిల్లీ పోలీసుల ప్లాన్‌గా తెలుస్తున్నది.శనివారం సీజేపీ నాయకులు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా ప్రయాణించిన ఎయిర్ ఇండియా విమానం ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ కాగానే నాటకీయ పరిణామాలు జరిగాయి. అక్కడ మోహరించిన మహిళా పోలీస్ అధికారులు వెంటనే ఆ విమానంలోకి ప్రవేశించారు. అభిజీత్ దీప్కే, ఆయన బృందాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిని అజ్ఞాత ప్రాంతానికి తరలించారు.కాగా, అభిజిత్ దీప్కే, ఆయన బృందాన్ని అదుపులోకి తీసుకోవడానికి మహిళా పోలీస్ అధికారులను పంపడం ఢిల్లీ పోలీసుల ప్లాన్‌లో భాగంగా జరిగిందా? అన్న చర్చకు దారి తీసింది. ఒకవేళ పురుష పోలీస్ అధికారులను రంగంలోకి దించితే ఘర్షణలకు దారితీయవచ్చని ఢిల్లీ పోలీసులు ముందుగానే ఊహించి ఉంటారని తెలుస్తున్నది. అలాగే విమానంలో నడిచే ప్రాంతం చాలా ఇరుకుగా ఉంటుంది. ప్రయాణికులు కదలడానికి చాలా తక్కువ స్థలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఒక చిన్న తోపులాట కూడా త్వరగా పెద్ద ఘర్షణగా మారే అవకాశమున్నది.మరోవైపు నీట్ పేపర్ లీక్ వివాదంపై సీజేపీ చేపట్టిన తొలి భారీ నిరసన సందర్భంగా జూలై 20న తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు బలప్రయోగానికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా హింసాత్మక సంఘ టనలు జరిగాయి. పురుష పోలీస్ అధికారులు యువతులను కొట్టడంతో పాటు వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు సీజేపీ ఆరోపించింది. ఆ పోలీస్ అధికారులపై కేసుల నమోదుతో పాటు వారిపై చర్యలకు డిమాండ్ చేసింది.ఈ నేపథ్యంలో ఈసారి ఢిల్లీ పోలీసులు చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు తెలుస్తున్నది. అందుకే సీజేపీ నాయకత్వ బృందం అరెస్ట్ కోసం మహిళా పోలీసులకు ప్రాధాన్యత ఇచ్చారు. విమానంలో ఉద్రిక్తతలు పెరిగే ప్రమాదాన్ని నివారించే ఉద్దేశంతోనే ఢిల్లీ పోలీసులు మహిళా అధికారులను రంగంలోకి దించారు. దీంతో చిన్న వాగ్వాదాలు మినహా ఎలాంటి ప్రతిఘటనలు ఎదురుకాలేదు. ఎలాంటి గందరగోళం లేకుండానే అభిజిత్ దీప్కే, ఇతర సీజేపీ నాయకులను మహిళా పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఢిల్లీ పోలీసుల ముందస్తు ప్రణాళికలో లేని ఈ అనూహ్య చర్య, వ్యూహం ఉద్దేశపూర్వకంగా తీసుకున్నదా? లేదా అన్నది తెలియలేదు.

# విజయ డెయిరీ అభివృద్ధి కోసం రూ.1.85 కోట్ల నిధులు మంజూరు..!

హనుమకొండ, అక్టోబర్ 10: వరంగల్ పాల పరిధిలోని విజయ తెలంగాణ డెయిరీ అభివృద్ధి, మరమ్మతులు, మౌలిక వసతుల మెరుగుదల కోసం రూ.1.85 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ఉపసంచాలకులు గంగధారి ధనరాజ్ తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల పదార్థాల సరఫరాకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలనుసారం జిల్లా కలెక్టర్ చహత్ బాజ్‌పాయ్‌కి నివేదిక ఇవ్వడంతో నిధుల మంజూరూకు ఉత్తర్వులు జారీ చేశామని ధనరాజ్ వెల్లడించారు.విజయ డెయిరీ అభివృద్ధి కోసం మొదటి విడతగా రూ.89.50 లక్షలు నిధులు మంజూరు చేసేందుకు ఉత్తర్వులు ఇచ్చామని తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ఉపసంచాలకులు గంగధారి ధనరాజ్ తెలిపారు. విజయ తెలంగాణ డెయిరీని ఆధునీకరించి, మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు పాడి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి, ఆధునీకరణ పనుల దృష్ట్యా విజయ తెలంగాణ డెయిరీ ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని వరంగల్ డెయిరీలో ప్యాకింగ్ కార్యకలాపాలను 10న నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తామని ధన్‌రాజ్ చెప్పారు. వినియోగదారులకు పాలు, పాల పదార్థాలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతామని ఆయన వెల్డించారు. మెగా డెయిరీ రావిర్యాల నుంచి పాలు, పాల పదార్థాలను దిగుమతి చేసి గ్రేటర్ వరంగల్ పరిధిలోని వినియోగదారులకు అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. కాబట్టి.. పాల పంపిణీదారులు, ఏజెంట్లు, విక్రయదారులు, వినియోగదారులు, పాడి రైతులు సహకరించాలని.. విజయ తెలంగాణ డెయిరీ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావడానికి తోడ్పడాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారంతో డెయిరీ అభివృద్ధి, పాడి రైతుల ప్రయోజనాల పరిరక్షణ, వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తుల సరఫరా, సంస్థ అభివృద్ధికి అవసరమైన చర్యలు కొనసాగుతాయని ధనరాజ్ తెలిపారు.



# కేసీఆర్ పాలనలో బతుకంతా పచ్చగుండె: ముఖరా (కె) మహిళలు

ఆదిలాబాద్, అక్టోబర్ 10 : : కేసీఆర్ సార్ ఉన్నప్పుడే బతుకంతా పచ్చగుండె.. మళ్లీ బతుకులు బాగుపడాలంటే సారే రావాలి.. కారే గెలవాలి అంటూ ఆదిలాబాద్ జల్లా ముఖరా మహిళలు అన్నారు. బతుకమ్మ పండుగ ప్రారంభం రోజున కేసీఆర్‌ను గుర్తు చేసుకుం టూ బంతిపూల తోటలో ఆయన చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ పాలనలో తమ బతుకులు ఆగమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ జీవితాలు బాగుపడాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాల్సిందేనని ఆశాభావం వ్యక్తం చేశారు.కేసీఆర్ ఉన్నప్పుడే ఆడబిడ్డలందరికీ బతుకమ్మ చీరలు అందించి, పండుగను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఘనంగా నిర్వహించేవారని గుర్తు చేసుకున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ బతుకమ్మ చీరలు ఇవ్వకుండా మహిళలను నిలువునా మోసం చేసిందని, గ్రామాల్లో పండుగ వాతావరణమే కరువైందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన చీరలు కట్టుకుని ఊరూరా ఎంతో సంబురంగా బతుకమ్మ ఆడుకునేవారమని గుర్తు చేసుకున్నారు.కాంగ్రెస్ పాలనలో త్రీఫేజ్ కరెంట్ లేక, సాగునీరు అందక పంటలు నిలువునా ఎండి పోతున్నాయని ధ్వజమెత్తారు.



రైతులకు సరిగ్గా కరెంట్ కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇదని విమర్శించారు. కేసీ ఆర్ ఉన్నప్పుడే 24 గంటల ఉచిత కరెంట్, సమయానికి రైతు బంధు, పొలాలకు పుష్కలంగా నీళు ,, ఆడబిడ్డలకు కేసీఆర్ కిట్ అందేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, అర్చన, ఇందుబాయి, రేఖ, సరోజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

# టెండర్లలో భారీ కుంభకోణం

13 బిడ్ల పరిశీలన, అర్హతల నిర్ధారణ, కేటాయింపుల ప్రక్రియ ఎలా పూర్తిచేశారని ప్రశ్నించారు. ప్రతి సంస్థ సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారా? నిర్ణయాలకు అవసరమైన ఆధారాలను నమోదు చేశారా? అనేది ప్రభుత్వం వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్యాకేజీ-1ను ఎన్‌సీసీ లిమిటెడ్‌కు రూ.1,286.03 కోట్లకు కేటాయించారని, ఇది అంచనా వ్యయం కంటే 3.95 శాతం అధికమని సంబంధిత పత్రాల్లోనే పేర్కొన్నారని కేటీఆర్ గుర్తుచే శారు. ప్యాకేజీ-2 బీవీఎస్ఆర్‌కు, ప్యాకేజీ-3 జీకేసీకి దకినట్టు తెలిపారని వెల్లడించారు. అయితే మిగతా ప్యాకేజీల పూర్తి ఆర్థిక వివరాలు ఎందుకు బహిర్గతం చేయలేదని ఆయన ప్రశ్నించారు. మూడు ప్యాకేజీల్లో బిడ్డర్ల అర్హతల నిర్ధారణకు ఒకే విధమైన ప్రమాణాలు అనుసరించారా? అని కేటీఆర్ నిలదీశారు. సంబంధిత పత్రాల ప్రకారం, ప్యాకేజీ-1లో జీకేసీని అనర్హంగా ప్రకటించినప్పటికీ, ప్యాకేజీ-3లో అర్హత కల్పించారని తెలిపారు. బీవీఎస్ఆర్‌కు ప్యాకేజీ-1, ప్యాకేజీ-2ల్లో అర్హత కల్పించి, ప్యాకేజీ-3లో తిరసరిం చారని పేర్కొన్నారు. ఒకే సంస్థకు వేర్వేరు ప్యాకేజీల్లో భిన్నమైన నిర్ణయాలు తీసుకోవడానికి కారణాలేమిటో ప్రభుత్వం వివరించాలని కోరారు. ప్యాకేజీ-3లో రూ.1,034 కోట్ల విలువైన పనులకు ఇద్దరు బిడ్డర్లు మాత్రమే అర్హత సాధించినట్టు పేర్కొన్నారని గుర్తుచేశారు. అతి తకువ ధరకు బిడ్లు వేసినట్టు చెప్తున్న సుశీ ఇన్‌ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్‌ను మూడు ప్యాకేజీల్లోనూ అనర్హులుగా ప్రకటించడంపై ఆ సంస్థ అభ్యంతరం వ్యక్తంచేసిందని పేర్కొన్నారు. దీని వల్ల మూడు ప్యాకేజీల్లో కలిపి రాష్ట్రానికి సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లుతుందని ఆ సంస్థ తరఫున కోర్టులో సమర్పించిన వాదనల్లో పేర్కొన్నదని తెలిపారు.

హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ చేపడుతున్న భారీ టెండర్లలో తమను దూరంగా ఉంచుతున్నారని, బిడ్డర్లు తమకు అనుకూలంగా వ్యవహరించకపోతే సాంకేతిక కారణాలతో అనర్హత వేటు వేస్తున్నారని కొందరు తెలంగాణ కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆ లేఖలో ప్రస్తావించారు. సంస్థలను అనర్హులుగా ప్రకటించడానికి కారణాలు, పరిశీలించిన అర్హత పత్రాలు, అధికారుల నిర్ణయాలకు సంబంధించిన రికార్డులను బహిర్గతం చేయాలని అన్నారు. రేడియల్ రోడ్-1 టెండర్లపైనా పారదర్శకతకు సంబంధించి ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.591 కోట్లుగా పేర్కొంటూ, అంచనా వ్యయం కంటే సుమారు 15శాతం అధిక ధరకు కేటాయింపు జరిగిందని సంబంధిత పత్రాల్లో ప్రస్తావించినట్టు తెలిపారు. రెండు రేడియల్ రోడ్లకు సంబంధించిన అంచనా వ్యయాలు, బిడ్ల ధరలు, సంస్థల అర్హతలు, తుది కేటాయింపుల వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని కోరారు.

## సీజేపీ ఆందోళనలపై ఉక్కుపాదం

పినరయి విజయన్ (సీపీఎం), మాణిక్ సర్కార్(సీపీఎం)తోసహా పలువురు ప్రతిపక్ష నాయకులను రాజధానిలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది అత్యవసర పరిస్థితిని మించిపోయింది.ఇది ఒక 'సూపర్ ఎమర్జెనీ'గా మారింది అని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, సీనియర్ వామపక్ష నాయకురాలు బృందా కారత్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్, ఆల్ ఇండియా సూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) అధ్యక్షురాలు నేహా బోరాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.చెన్నైలో జరిగిన ఛాతోన్‌కీ గూంజ్(విద్యార్థుల గళం) కార్యక్రమంలోపాల్గొన్న రాహుల్ గాంధీ పిరికితనమే ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్షణం అని వ్యాఖ్యానించారు. సీజేపీ నేతలు దీప్కే, సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకాలను ముంబై నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో పోలీసులు అరెస్టు చేశారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లోని ఆయన ఇంట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శనివారం రాత్రి మాజీ సీఎంలు సహా ఆందోళన కారులను పోలీసులు విడుదల చేశారు. సీజేపీ నేతలను మాత్రం విడుదల చేయలేదు.

## మరింత ఉధృతం..

పెంచేందుకు సోమవారం భారీ నిరసన కార్యక్రమానికి ఇండియా బ్లాక్ సిద్ధమైంది. ఈ అంశాలపై శుక్రవారం రాత్రి ఇండియా బ్లాక్ నేతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి మెమొరాండం సమర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడారు. వోట్ చోరీ అంశాన్ని రాష్ట్రపతి ఖండించలేదని రాహుల్ అన్నారు. అలాగే, దీనిపై సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసి మెమొరాండం సమర్పించాలని నిర్ణయించినట్లు రాహుల్ గాంధీ వివరించారు. అలాగే, సీఈసీపై చర్యలు తీసుకోకుండా చట్టం కల్పించిన రక్షణ హక్కును తీసేయాలని కూడా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.అంటే.. సీఈసీగా పని చేసిన వారు వారిపై పదవీకాలంలో మోపిన అభియోగాలపై ఏ చర్యలు తీసుకోవడానికి వీలుండదు. ఈ కేసుల్లో వారిపై జీవితాంతం అరెస్టు కాకుండా చట్టం రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టాన్ని ఎత్తివేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. వోట్ చోరీ ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేస్తోందని రాహుల్ ఆరోపించారు.

## కాంగ్రెస్ మీటింగ్‌కు కరెంట్ షాక్

హాజరయ్యారు. వేదికపై సాక్షాత్తు విద్యుత్తు శాఖ మంత్రి మల్లు విక్రమార్క ఉండగా.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభలో ప్రసంగిస్తుండగానే ఒక్కసారిగా విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో సమావేశానికి వచ్చిన పార్టీ శ్రేణుల్లో ఇవేమి కరెంటు కోతలంటూ తీవ్ర అసహనం వ్యక్తమైంది. కొద్ది నిమిషాలకు కరెంట్ రావడంతో పొంగులేటి తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## ఎమర్జెన్సీ కంటే దారుణ పరిస్థితులు..

కఠిన ఆంక్షలు, పోలీస్ మోహరింపులు, నిర్బంధాలు, ప్రజా నిరసనల పట్ల ప్రభుత్వానికి ఉన్న భయాన్ని బయటపెడుతున్నాయని విపక్ష నేతలు ఆరోపించారు. ఫ్లైట్ దిగగానే సీజేపీ నేతలను అరెస్టు చేయడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన భయాన్ని బయటపెట్టుకున్నారని కేజ్రీవాల్ విమర్శించారు.డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మాట్లాడుతూ ఢిల్లీలో చోటుచేసుకున్న పరిణామాలు, శాంతియుత నిరసనకారులపై సాగుతున్న అణచివేత ఎమర్జెన్సీ(1975-77) నాటి చేదు జ్ఞాపకాలను గుర్తుకు తెస్తున్నాయని అన్నారు. కేరళ సీపీఐ(ఎం) నేత పినరయి విజయన్.. ఎన్డీఏ ప్రభుత్వం జాతీయ రాజధానిని ఒక బహిరంగ జైలుగా మార్చిందని, సాయుధ పోలీసులు, పారా మిలటరీ బలగాల ద్వారా నిరసనలను అణచివేయాలని చూస్తున్నదని ఆరోపించారు.

## 'సర్' తీర్పును వెనక్కి తీసుకోవాలి

స్పష్టంగా కనిపిస్తున్నదని మాజీ జస్టిస్ గోపాల గౌడ పేర్కొన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనాన్ని గుర్తుచేస్తూ, 'సర్'కు సంబంధించిన పలు నిర్ణయాలను ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వ్యతిరేకించినప్పటికీ, సీఈసీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ అంతర్గత విభేదాల విషయాన్ని ఉద్దేశపూర్వకంగా సుప్రీంకోర్టుకు చెప్పకుండా దాచిపెట్టారని ఇది కోర్టును మోసగించడమే అవుతుందని, అది తీర్పు ప్రాతిపదికనే రద్దు చేస్తున్నదని స్పష్టం చేశారు.

## కరెంట్ లేదు.. ఇవ్వలేం!..

లేదని తేల్చిచెప్పారు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. విద్యుత్తు ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాతాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. తద్వారా అనధికారికంగా పవర్ హాలిడే ప్రకటించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయానికి, పరిశ్రమలకు విద్యుత్తు సరఫరాను నియంత్రించాలని ఆదేశించినట్టు తెలిసింది. విద్యుత్తు సంక్షోభం మాత్రమే కాదని, సాగు, తాగునీటి సంక్షోభాన్ని కూడా రాష్ట్రం ఎదుర్కోబోతున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే జలాశయాల్లో నీళ్లు అడుగంటిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో సాగునీరు సంగతి పక్కనపెడితే తాగు నీళ్లకు కూడా కష్టమేనని తెలిపారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రరూపం దాల్చకముందే అవసరమైన చర్యలు చేపట్టాలని, చుకనీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటల పరిస్థితులను అంచనా వేసి పంట చేతికొచ్చే వరకు నీటికొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ముందు తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. 'ఆడలేక మద్దెల ఓడు' అన్నట్టుగా విద్యుత్తు, సాగు, తాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది. తాను చేసిన తప్పిదాలను పక్కనబెట్టి.. ప్రకృతిపై నెపం నెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆ భారాన్ని, బాధ్యతను ప్రజలపై మోపేందుకు సిద్ధమవుతున్నది. రాబోయే 8 నెలలు ఎల్ నినో సంక్షోభాన్ని ఎదురోవడంలో ప్రజలే కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ కాలంలో ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంపై సినిమా, మీడియా, కళాజాతలతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దసరా తర్వాత గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కరువురాని, కష్టాలురాని, రైతులేమైనా గానీ, రాష్ట్రం ఎటైనా పోనీ.. కానీ, తనకు మాత్రం రాజకీయాలే ప్రథమ ప్రాధాన్యమని రేవంత్‌రెడ్డి తీరు కనిపిస్తున్నది. ఓవైపు కరువుతో రాష్ట్ర ప్రజలు అల్లాడుతుంటే.. కనీసం దీనిపై మంత్రులతో సమావేశం నిర్వహించే తీరిక కూడా ముఖ్యమంత్రికి లేకపోవడం గమనార్హం. ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ధర్నాలో పాల్గొనేందుకు ఆగమేఘాలపై వెళ్తున్న సీఎంకు ఇక్కడి ప్రజలు పడుతున్న కష్టాలపై కనీసం రెండు గంటల సమయం కేటాయించి సమీక్షించే తీరికే లేదా అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక ముఖ్యమంత్రులు కరువుపై సమీక్షలు నిర్వహించి కరువు సాయం కోరుతూ కేంద్రానికి లేఖలు రాశారు.మహారాష్ట్ర రూ.17,500 కోట్లు, కర్ణాటక రూ.3,705 కోట్ల పరిహారంఇవ్వాలని డిమాండ్ చేశా యి. కానీ ఇప్పటివరకు రేవంత్‌రెడ్డి మాత్రం సమీక్ష నిర్వహించింది లేదు, కేంద్రానికి కరువు సాయంపై నివేదిక ఇచ్చిందీ లేదు. ఈనెల 12న మంత్రులతో సమీక్ష నిర్వహిస్తానని ఇప్పటికే ప్రకటించారు. కానీ అదేరోజు ఢిల్లీలో కాంగ్రెస్ మరోసారి ధర్నాకు పిలుపునిచ్చింది. దీంతో కరువుపై సమీక్ష కన్నా ఢిల్లీలో ధర్నాయే ముఖ్యమనుకున్న సీఎం సమీక్షను వాయిదా వేశారు. తొలుత 12న మంత్రులతో సమీక్ష అంటూ ప్రకటించిన సీఎంవో.. ఆ తర్వాత త్వరలో మంత్రులతో సమీక్ష అంటూ మాటమార్చడం గమనార్హం.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతుండగా కరెంట్ కట్.

హైదరాబాద్, అక్టోబర్ 09: కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతలు ఎలా ఉన్నాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రేవంత్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సరైన నాణ్యమైన కరెంట్ లేక రైతులు నానా ఇబ్బందులు పడుతుండగా.. మరోవైపు గృహ వినియోగదారులు కూడా కరెంట్ కోతలతో సతమతమవుతున్నారు. అయితే ఇవేవీ పట్టనట్టుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కరెంట్ గురించి మాట్లాడుతూ.. ఎటువంటి కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేయగలిగాం. చేస్తున్నాం కూడా అని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కార్ పాలన ఎలా ఉందో మరోసారి తేటతెల్లమైంది.స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్న సమావేశంలోనే కరెంట్ పోయింది. ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైక్ తీసుకొని మాట్లాడుతుండగా మధ్యలో కరెంట్ పోయింది. సాక్షాత్తు మంత్రులే పాల్గొన్న ముఖ్యమైన మీటింగ్‌లో ఇలా కరెంట్ పోవడం రాష్ట్రంలో కరెంట్ కోతలు ఎలా ఉన్నాయో చెప్పకనే చెబుతోంది.



# భువనగిరి అరోరా కాలేజీలో కలకలం..

- విద్యార్థినుల ఫొటోలు, వీడియోలు లీక్..
- వైరల్ అవుతున్న ఆడియో కాల్!



భువనగిరి, అక్టోబర్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అరోరా కళాశాలలో విద్యార్థినుల ఫొటోలు, వీడియోలకు సంబంధించిన వ్యవహారం కలకలం రేపింది. కళాశాల హాస్టల్ మెస్ ఇన్‌ఛార్జి పృథ్వీ, వార్డెన్ రేవతి మధ్య జరిగినట్లు చెబుతున్న వాట్సాప్ చాట్ వైరల్‌గా మారింది. దీనికి తోడు కళాశాలలో జరుగుతున్న పరిణామాలపై ఓ విద్యార్థి తన తండ్రితో మాట్లాడిన ఫోన్ కాల్ వాయిస్ రికార్డు కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. వైరల్ అవుతున్న వాయిస్ రికార్డులో మెస్ ఇన్‌ఛార్జి పృథ్వీ కళాశాల విద్యార్థినుల ఫొటోలు, వీడియోల గురించి అదే కాలేజీ విద్యార్థులతో మాట్లాడినట్లు తెలుస్తోంది. కాలేజీ అమ్మాయిల ఫొటోలు, వీడియోలు కావాలంటే చెప్పండని వారికి చెప్పినట్లుగా ఆ రికార్డుల్లో వెల్లడైంది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఆగ్రహంతో కొందరు కళాశాల ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి వారిని సముదాయించారు.ఈ ఘటనపై భువనగిరి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు అందినట్లు తెలిసింది. మెస్ ఇన్‌ఛార్జి పృథ్వీ, వార్డెన్ రేవతిని విడివిడిగా పిలిపించి విచారించినట్లు పోలీసులు వెల్లడించారు. వారి ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# వలస కూలీల ట్రాక్టర్‌ను ఢీకొన్న టిప్పర్..



- ఒకరు మృతి, 32 మందికి గాయాలు!

హైదరాబాద్, అక్టోబర్ 09: జోగులాంబ గద్వాల జిల్లా ఇందువాసి గ్రామానికి చెందిన కూలీలు కర్ణాటకలో ప్రమాదానికి గురయ్యారు. ఉపాధి కోసం పత్తి ఏరేందుకు వెళ్లిన కూలీలు ట్రాక్టర్‌పై ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.పొట్టకూటి కోసం వలస వెళ్లిన జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన కూలీలు ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఏసేపు (48) అక్కడికక్కడే మృతి చెందారు. నాగన్న (40) కోమాలోకి వెళ్లినట్లు తెలిసింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలవ్వగా.. మొత్తం 32 మంది గాయపడినట్లు సమాచారం. ఇందువాసి గ్రామానికి చెందిన సుమారు 35 దళిత కుటుంబాలు ఉపాధి కోసం మూడు రోజుల క్రితం కర్ణాటకలోని యాదగిరి జిల్లాకు పత్తి ఏరేందుకు వలస వెళ్లాయి. శనివారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో కూలీలు ట్రాక్టర్‌పై పనులకు వెళ్తుండగా.. జాతీయ రహదారిపై ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా.. క్షతగాత్రులను బళ్లారి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.ఈ ప్రమాదంపై జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు కురుమన్న స్పందించారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద దళిత కుటుంబాలు పొట్టకూటి కోసం వలస వెళ్లిన సమయంలో ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం తీవ్రంగా బాధించిందన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకునేలా కర్ణాటక ప్రభుత్వం మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు. మృతుడి కుటుంబంతో పాటు గాయపడిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తల్లిపై డీజిల్ పోసి నిప్పంటించిన కొడుకు

టేక్మాల్, అక్టోబర్ 10 : స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టేక్మాల్ మండలం ఎల్లుపేటకు చెందిన కర్రె సాయవ్వ (38)కు కుమారుడు దుర్గేశ్ ఉన్నాడు. అతడు ఆటో నడుపుతూ జీవనాన్ని సాగి స్తున్నాడు. వారం రోజులుగా తల్లీకొడుకు మధ్య గొడవలు జరుగుతున్నాయి.శనివారం సాయంత్రం ఇంటికి వచ్చిన దుర్గేశ్ తల్లితో గొడవపడ్డాడు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన అతడు తల్లిపై డీజిల్ పోసి నిప్పు అంటించగా ఆమె మంటల్లో కాలి అక్కడికక్కడే మృతిచెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు టేక్మాల్ పోలీసులు తెలిపారు.



# రోస్టర్ పాయింట్లతో అన్యాయం

### 57 ఎంబీఎస్సీ కులాల సమావేశంలో వక్తలు



హైదరాబాద్, అక్టోబర్ 10: తక్షణమే రోస్టర్‌ను సవరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల కేటాయింపు తదితర అంశాలపై శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. 57 ఎంబీఎస్సీ కులాల హకుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన రోస్టర్ పాయింట్ల కేటాయింపులో గ్రూప్-1 కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, దానిని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.గ్రూప్-1 కులాలకు 2వ రోస్టర్, గ్రూప్-3 కులాలకు 16వ రోస్టర్ కేటాయిస్తేనే సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకు దళిత మంత్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. కనీసం కులధ్రువీకరణ పత్రాలు జారీచేయడం లేదని, అందులోనూ ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని మండిపడ్డారు. 57 ఎంబీఎస్సీ కులాలకు న్యాయం జరిగేవరకూ తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.సదస్సులో దక్షిణ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, అగ్రవర్ణ పేదల జేఏసీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి, మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాసర్, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, పీసీసీ మహిళా నేత జీవనజ్యోతి, ఉపదే సనధన్, కర్నె రామారావు, బత్తుల పాండు, మన్నె సుధాకర్, శాఖమూరి యాదగిరి, కురువ బాలరాజు, నాగయ్యస్వామి, అంతోని సురేశ్, గడ్డం విష్ణు, కొలుపుల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడున్నా మూలాలు మర్చిపోవద్దు.. సీతక్క

హైదరాబాద్, అక్టోబర్ 10: ఇలాంటి వేడుకలు ప్రవాస తెలంగాణ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిం చడంతో పాటు, భావితరాలకు తెలం గాణ సంస్కృతి, సంప్రదా యాలను పరిచయం చేయడానికి దోహదపడతాయని తెలిపారు. దక్షిణాఫ్రికాలో 'సౌత్ ఆఫ్రికా తెలంగాణ అసోసి యేషన్' ఆధ్వర్యంలో నిర్వహిం చిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న తెలంగాణ ఆడబిడ్డలతో కలిసి ఆమె బతుకమ్మ ఆడి, పాడారు.



## ఈనెల 16న విశాఖలో వైసీపీ 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన'

అమరావతి, అక్టోబర్ 10 : ఉత్తరాంధ్రలోని బీసీ వర్గాల గొంతుకను బలంగా వినిపించేందుకు వైసీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలో 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పార్టీకి చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరుకానున్నారని తెలిపింది. ప్రధానంగా రెండు కీలక అంశాలపై ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి. రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించాయి. రాష్ట్రంలో తమ పార్టీకి చెందిన బీసీ నేతలు, కార్యకర్తలపై జరుగుతున్న భౌతిక దాడులను, అన్యాయాలను ఈ వేదిక నుంచి తీవ్రంగా ఖండించాలని నిర్ణయించినట్టు తెలిపాయి.

## సుప్రీంతీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు

### ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెల్లడి

అమరావతి, అక్టోబర్ 10 : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతో ఈరోజు ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత రెండు నెలలుగా ఎన్నికల ఏర్పాట్లపై కసరత్తు చేస్తున్నామని, అధికారులు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల విధానంలోనే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 2026 ఫిబ్రవరి 5వ తేదీ నాటి ఫొటో ఓటర్ల జాబితాను ఈ ఎన్నికలకు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు వెల్లడించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన ప్రింటింగ్ ప్రెస్‌ను కూడా త్వరలో ఖరారు చేయనున్నట్లు తెలిపారు.

# నోబెల్ పై ట్రంప్ ఆశలు



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నోబెల్ బహుమతి ఈ సారి ఎవరిని వరించనుంది? ఈ శాంతి బహుమతి కోసం పలువురి మధ్య కీలక పోటీ నెలకొంది. ముఖ్యంగా ప్రపంచ శాంతి, మానవతా సంక్షోభాలపై నిరంతరం దౌత్యపరమైన పిలుపునిస్తున్న పోప్ లియోతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్స్కీ, కెనడా ప్రధాని మార్క్ కార్నే, నార్డిక్ ప్రజాప్రతినిధులు లీసా మౌర్వ్యోస్కీ, అజా చెమినిట్జ్‌లు నామినేట్ అయిన వారిలో ఉన్నారు. రష్యా దండయాత్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, శాంతిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలకు గానూ ఉక్రెయిన్ అధ్యక్షుడు పేరు గత కొన్నాళ్లుగా నామినేట్ అవుతోంది. అయితే ఈ ఏడాది నోబెల్ బహుమతుల ప్రకటన కొనసాగుతోంది. ఇప్పటికే మెడిసిన్, ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు సాహిత్యంలో విజేతలను ప్రకటించారు. అయితే, శాంతి బహుమతిపై యావత్తు ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. శుక్రవారం (అక్టోబరు 8న) విజేతను ప్రకటించనున్నారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి కోసం 208 మంది, 79 సంస్థలు సహా 287 నామినేషన్లు నమోదయ్యాయి. నోబెల్ కమిటీ నియమాల ప్రకారం అధికారిక నామినేషన్ల జాబితా 50 ఏళ్ల వరకు అత్యంత గోప్యంగా ఉంచుతారు. అయితే, నామినేట్ చేసిన వ్యక్తులు లేదా సంస్థల బహిరంగ ప్రకటనలు, అంతర్జాతీయ మీడియా కథనాలు, నిపుణుల విశ్లేషణల ఆధారంగా ఈ రేసులో ప్రముఖంగా పలు పేర్లు వినిపిస్తున్నాయి. వీటిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు కూడా ఉన్నట్టు వెల్లడయ్యింది. నోబెల్ బహుమతి కోసం కొన్నేళ్లుగా విశ్వప్రయత్నాలు చేస్తున్న ట్రంప్.. బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ తన మొదటి పదవీకాలం నుంచే నోబెల్ కల కంటున్నారు. అనేక యుద్ధాలను ఆపిన తానే అసలైన శాంతిదూతను అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య అబ్రహమ్ అకార్డ్‌తో చారిత్రక దౌత్య సంబంధాలు కుదిర్చినందుకు శాంతి బహుమతి పలుమార్లు నామినేట్ చేశారు. నార్వే పార్లమెంట్ సభ్యులు, అమెరికా కాంగ్రెస్‌లోని రిపబ్లికన్ ప్రతినిధులు, పాకిస్థాన్ వంటి దేశాలకు చెందిన నాయకులు అనేక సందర్భాల్లో ట్రంప్ పేరును అధికారికంగా ప్రతిపాదించారు. ఈ ఏడాది కూడా శాంతి బహుమతిపై అమెరికా అధ్యక్షుడు గంపెడాశలు పెట్టుకున్నారు. ఇదే సమయంలో 'అయినా నాకు ఇవ్వరు లే' అంటూ నోబెల్ కమిటీపై బాహటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఎన్నో యుద్ధాలను ఆపానని, ఈ పురస్కారం నాకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ట్రంప్.. నా కృషికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు' అంటూ రసరసలాడుతున్నారు. ఇటీవల నోబెల్ బహుమతుల ప్రకటనకు ముందు కూడా " నేను ఎనిమిది యుద్ధాలను ఆపాను.. నోబెల్ కమిటీ నాకు ఇవ్వకపోతే వారికే అవమానం" అని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడైన కొద్ది నెలలకే బరాక్ ఒబామాకు నోబెల్ రావడంపై కూడా పలుసార్లు తన అక్కసు వెళ్లగక్కారు. భారత్‌కు చెందిన ప్యాడ్‌మాన్‌గా గుర్తింపు పొందిన అరుణాచలం మురుగనాథన్ కూడా నామినేట్ అయ్యారు. మహిళల రుతుక్రమ పరిశుభ్రతపై అద్భుతమైన సామాజిక విప్లవాన్ని తెచ్చినందుకు, ఆయన చేసిన కృషికి గానూ బహిరంగంగా నామినేట్ అయినట్టు నివేదికలు పేర్కొన్నాయి. ప్రపంచ వివాదాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, యుద్ధ నేరాలపై చట్టపరమైన జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి కృషిచేసిన అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ నేరాల కోర్టు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, అనేక దేశాలు శాంతియుతంగా అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రతీకగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం పేరు కూడా నామినేట్ అయ్యింది. మరోవైపు నోబెల్ శాంతి బహుమతికి తానే పూర్తిగా అర్హుడినని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించుకున్నారు. ఇప్పటివరకు ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా ప్రపంచ శాంతి కోసం తాను విశేష కృషి చేశానని, ఏకంగా ఎనిమిది యుద్ధాలను ఆపానని ఆయన పాతపాటే పాడారు. నార్వేజియన్ పీస్ కమిటీ శుక్రవారం ఈ అవార్డులను ప్రకటించనున్న నేపథ్యంలో శ్వేతసౌధంలో మీడియాతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు నోబెల్ పురస్కారం ఇవ్వకపోతే, అది ఆ కమిటీకే పెద్ద అవమానమని ఆయన అన్నారు. 2009లో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆయనకే తెలియదంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. గత ఏడాది నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, మారియా కొరినా మచాడో ఆ అవార్డుకు తనకంటే ట్రంపే ఎక్కువ అర్హుడని చెబుతూ ఆమె బహుమతిని తనకు అందించారని గుర్తుచేశారు. వివిధ దేశాలపై వాణిజ్య సుంకాలను అస్త్రంగా ఉపయోగించి, అనేక యుద్ధాలు జరగకుండా అడ్డుకోగలిగానని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తానెన్నో యుద్ధాలను ఆపానని, నోబెల్ శాంతి బహుమతికి తన కంటే అర్హులెవరూ లేరంటూ గతంలో కూడా చాలాసార్లు ట్రంప్? పేర్కొన్నారు. నోబెల్ కమిటీని ఉద్దేశిస్తూ, వారి నిర్ణయం ఏంటో తమకు తెలియదని, తనలాంటి వారికి ఈ పురస్కారం ఇవ్వకపోవడమే వారికి అలవాటుగా కనిపిస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇంతకుముందు ఎవరూ చేయలేని పనులు నేను చేశా. నేను గొప్పలు చెప్పుకోవడం లేదు. కేవలం వాస్తవాలు మాత్రమే చెబుతున్నా. బహుశా ఏ అధ్యక్షుడు కూడా ఇన్ని యుద్ధాలను పరిష్కరించి ఉండకపోవచ్చు. కానీ నేను మాత్రం ఒకటి రెండు కాదు, ఏకంగా 8 యుద్ధాలు ఆపాను. కాబట్టి నోబెల్ శాంతి బహుమతి పొందేందుకు నేను అర్హుడిని. కానీ అది నాకు వస్తుందనే నమ్మకం మాత్రం తక్కువే. ఒకవేళ నాకు నోబెల్? ఇవ్వకపోతే అది కమిటీకి పెద్ద అవమానం అవుతుందని అన్నారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది నామినేషన్లలో ట్రంప్ పేరు ఉండొచ్చని గతంలోనే ప్రచారం జరిగింది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఎవరిని వరిస్తుందన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా అన్నివిధాల అర్హుడికే ఈ నోబెల్ శాంతి బహుమతి దక్కాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# క్షమాగుణం వల్లే దేశంలో పెరుగుతున్న నేరాలు

- క్షమా గుణానికి ఎక్కడో ఒక చోట ఎండ్ కార్డ్ పడాలి
- సుప్రీం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ, అక్టోబర్ 10: మరణశిక్షలను జీవిత ఖైదుగా మార్చే విషయంలో సుప్రీంకోర్టు క్షమా గుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయని, దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాలని దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. గతంలో హత్య కేసుల్లో శిక్షలు 'అరుదైన వాటిలో అత్యంత అరుదైన' సిద్ధాంతం ఆధారంగా ఉండేవని అన్నారు. ఎందుకంటే ఆ రోజుల్లో హత్యలు చాలా అరుదుగా జరిగేవని, కానీ ప్రస్తుత రోజుల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మర్డర్ కేసులో మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చుకున్న ఒక ఖైదీని ముందస్తుగా విడుదల చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ వ్యాఖ్యలు చేశారు. 'సుప్రీంకోర్టు క్షమాగుణం వల్లే దేశంలో నేరాలు పెరుగుతున్నాయి. దీనికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఒక తండ్రి తన సొంత పెద్ద కుమార్తెపై అత్యాచారం చేసి, ఆమెను హత్య చేశాడు. ఆ కేసులో అతడి భార్య ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా నిందితుడికి జీవిత ఖైదు పడింది. కొన్నేళ్ల తర్వాత ఆ నిందితుడు పెరోల్‌పై బయటకు వచ్చి తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు పగతో భార్యను (చిన్న కూతురి కళ్ల ముందే) దారుణంగా హత్య చేశాడు. చిన్న కుమార్తె ఇచ్చిన సాక్ష్యం ఆధారంగా అతడికి కోర్టు మరణశిక్ష విధించింది. అయితే, ఆ నిందితుడు చిన్న కూతురిని చంపలేదనే కారణంతో సుప్రీంకోర్టు అతడి మరణశిక్షను కాస్త మళ్లీ జీవిత ఖైదుగా తగ్గించింది. అందుకే సుప్రీంకోర్టు క్షమించే గుణానికి ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిందే' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా పేర్కొన్నారు. మరోవైపు, దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇటీవల కాలంలో జరిగిన అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని దిల్లీలో నేరాలను గుర్తించడం, నివారించే అవసరాన్ని వివరించింది. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని దిల్లీ పోలీసులు, రవాణా శాఖ, స్థానిక పరిపాలన యంత్రాంగానికి ఆదేశించింది. అలాగే ప్రజా రవాణా వాహనాల డ్రైవర్లు, సహాయకులను కఠినంగా తనిఖీ చేయాలని సూచించింది. అవసరమైన అనుమతులు లేకుండా పనిచేస్తున్న అనధికార మద్యం దుకాణాలు, సంస్థలను గుర్తించి చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను నవంబర్ 16కు వాయిదా వేసింది. కాగా, ఈ కేసు విచారణ సందర్భంగా మహిళలపై నేరాలకు సంబంధించి ఇటీవలే దేశ అత్యున్నత న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. నేరాలకు పాల్పడే గూండాల మనసుల్లో భయం సృష్టించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ముఖ్యంగా దిల్లీలోని కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో మహిళలకు భద్రత లేదనే భావన ఉందని పేర్కొంది. దిల్లీలో అసాంఘిక శక్తులు లైంగిక నేరాలకు పాల్పడకుండా నిరోధించడానికి కఠినమైన చర్యలు, మరింత పటిష్టమైన పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని దిల్లీ పోలీసులను కోరింది. మహిళలు, బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తులను నిరోధించడానికి దిల్లీలో మరింత కఠినమైన, పటిష్టమైన పోలీస్ వ్యూహం అవసరమని స్పష్టం చేసింది. దేశ రాజధాని నగరమైన దిల్లీలో నేరాలను అరికట్టడం అత్యవసరమని చెప్పింది. క్షేత్రస్థాయిలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేయాలని, నేరాలకు పాల్పడటానికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భావన నేరస్థుల్లో కలిగించాలని సూచించింది.

# బీసీలే మా వెన్నెముక..



## బీసీ రిజర్వేషన్లలో రాజీ లేదు

## 34 శాతంకు కట్టుబడి ఉన్నాం

## మంత్రి నారా లోకేశ్ వెల్లడి

అమరావతి, అక్టోబర్ 10 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, న్యాయస్థానం నుంచి తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళతామని తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉటంకిస్తూ ఈ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో లోకేశ్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక. వారి ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు" అని అన్నారు. రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకముందే నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. సుప్రీంకోర్టు నుంచి శుక్రవారం (రేపు) కీలక నిర్ణయం వెలువడవచ్చని ఆశిస్తున్నామని, తీర్పు రాగానే అక్టోబర్‌లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు ముగిసిన తర్వాతే కార్పొరేషన్ చైర్మన్ల వంటి నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలకు రిజర్వేషన్ల రొటేషన్ తప్పనిసరిగా చేయాల్సి ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.

# దసరాకు ఏపీఎస్ఆర్టీసీ 5,261 ప్రత్యేక బస్సులు

## రాష్ట్రవ్యాప్తంగా 5,261 సర్వీసుల ఏర్పాటు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయం

అమరావతి, అక్టోబర్ 10 : దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేస్తోంది. పండుగ సీజన్‌లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగున ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి మొత్తం 5,261 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులకు ఊరటనిస్తూ, ఈ ప్రత్యేక బస్సుల్లో ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా సాధారణ ఛార్జీలనే వసూలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక సర్వీసులు అక్టోబర్ 16 నుంచి 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. పండుగకు ముందు, అనగా అక్టోబర్ 16 నుంచి 19 వరకు 3,207 బస్సులను, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 20 నుంచి 25 వరకు 2,054 సర్వీసులను నడపనున్నారు. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయించారు. అత్యధికంగా హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు 1,186 బస్సులు నడుపుతుండగా, విజయవాడకు 1,053, బెంగళూరుకు 475, విశాఖపట్నానికి 440 బస్సులు కేటాయించారు. అలాగే రాజమండ్రికి 347, తిరుపతికి 247, చెన్నైకి 153 సర్వీసులు నడపనున్నారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే, ఎన్టీఆర్ జిల్లా నుంచి అత్యధికంగా 804 ప్రత్యేక సర్వీసులు నడపనుండటం గమనార్హం. ఈ ఏడాది దసరా ఉత్సవాలు అక్టోబర్ 11న ప్రారంభం కానుండగా, 20న విజయదశమి పర్వదినం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని, ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# పెద్దల అమావాస్య



మహాలయం అంటే గొప్ప వినాశనం లేదా మరణం అని అర్థం. మహాలయం అంటే గొప్పగా లయం కావడం. భాద్రపద మాసం కృష్ణపక్ష అమావాస్యకు "మహాలయ అమావాస్య" అని పేరు. దీనినే వాడుకలో పెద్దల అమావాస్య అని కూడా అంటారు. పితృదేవతల పూజలకు కేటాయించిన ఉత్కృష్టమైన రోజు కనుకనే ఆ పేరు వచ్చింది. భాద్రపద మాసంలోని కృష్ణ పక్షాన్ని మహాలయ పక్షం అని, ఆ పక్షంలోని చివరి రోజు కనుక మహాలయ అమావాస్య అని చెప్పారు. మహాలయ పక్షానికి పితృపక్షమని పేరు. పితృదేవతలను శోభన దేవతలు అని కూడా అంటారు. వీరు ఎప్పుడూ శుభం కలగాలని ఆశీర్వదిస్తుంటారు. అటువంటి పితృదేవతలకు తర్పణాలు వదలడం, శ్రాద్ధవిధులు నిర్వహించడం, పిండప్రదానాలు చేయడం, వంటి పితృపూజలు ఆచరించే పక్షం కనుక "పితృపక్షం" అనే పేరు వచ్చింది. అయితే ఈ కాలం చెడు కాలం అని శుభకార్యాలకు పనికి రాదని శాస్త్ర వచనం. పితృదేవతలకు శ్రాద్ధ విధులు మహాలయ పక్షంలోను. మహాలయ అమావాస్య నాడు నిర్వహించడం. వెనుకు కథ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వం దేవదానవుల మధ్య భీకరమైన యుద్ధం జరిగింది. ఈ యుద్ధం భాద్రపద కృష్ణ పక్ష పాడ్యమినాడు మొదలై అమావాస్య వరకూ పదిహేను రోజులు జరిగింది. యుద్ధంలో దేవతల బలం క్షీణించింది. రాక్షసులు విజృంభించారు. యుద్ధంలో అనేకమంది మహర్షులు, మునులు, యతులు మృతిచెందారు. ఆయా వీరులు మృతి చెందిన రోజులకు యతిమహాలయం, శస్త్రహతమహాలయం అని పేర్లు ఏర్పడ్డాయి. అమావాస్య నాటికి దేవతలందరూ పూర్తిగా ఓడిపోయి అమరావతికి వెనుదిరిగారు. ఈ పక్షం రోజుల్లో ఎవరెవరు చనిపోయిన తిథి రోజు వారికి శ్రాద్ధ విధులు నిర్వహించడంతోపాటు అందరికీ అమావాస్యనాడు. శ్రాద్ధ విధులు నిర్వహించారు. అప్పటినుండి మహాలయ పక్షంలోనూ, మహాలయ అమావాస్య నాడు పితృదేవతల ఆరాధన మొదలైంది. కన్య, తులా రాశుల్లో సూర్య భగవానుడు ఉన్న సమయంలో ప్రేతపురి శూన్యంగా ఉంటుంది. ఈ సమయంలో పితృదేవతలందరూ అన్నాన్ని కోరుతూ తమ ఇండ్ల చుట్టూ తిరుగూ ఉంటారని భారతంలో చెప్పారు. కనుక అన్నం కోరి ఇంటి చుట్టూ తిరిగే పితృదేవతల ఆత్మలను సంతృప్తి పరచడం కోసం శ్రాద్ధవిధులు ఆచరించడం, పిండప్రదానాలు చేయడం, తర్పణాలు వదలడంలాంటి కర్మలు ఆచరించాలని శాస్త్రం చెపుతోంది. ఈ సమయంలో పిండప్రదానాలు చేయకపోతే మహాలయ అమావాస్య వరకూ వేచి చూసిన పితృదేవతలు అసంతృప్తితో శపించి ప్రేతపురికి వెళ్లిపోతారని చెప్పారు. మహాలయ పక్షం "దినేదినే గయాతుల్యం" అని చెప్పారు. మహాలయ పక్షంలో మరణించిన తల్లి దండ్రులు, తాత ముత్తాతలు పూర్వీకులకు శ్రాద్ధవిధులు ప్రతిరోజూ నిర్వహించాలి. ఒకవేళ ప్రతిరోజూ వీలు కానిచో తిథినాడు నిర్వహించాలి. తల్లి మరణించి తండ్రి జీవించి ఉంటే నవమినాడు తర్పణ శ్రాద్ధవిధులు నిర్వహించాలి. లేదా అమావాస్యనాడు విధిగా నిర్వహించాలి. మహాలయ అమావాస్యనాడు శ్రాద్ధవిధులు నిర్వహించడం వల్ల త్రివేణీ సంగమలోను. గయలోను శ్రాద్ధవిధులు నిర్వహించిన ఫలితం కలుగుతుంది. మహాలయ పక్షంలోని అన్ని రోజులు కానీ, లేదా ఒక్క రోజుకాని, లేదా మహాలయ అమావాస్య నాడు కానీ పితృదేవతలను ఆరాధిస్తే వారు ఒక ఏడాది పాటు సంతృప్తులవుతారు అని స్కాందపురాణంలో పేర్కొన్నారు. పితృదేవతలు సంతృప్తి చెందితే వంశాభివృద్ధి కలుగుతుంది.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

ఎల్లారెడ్డిపేట బలగం టీవీ



ఎల్లారెడ్డిపేటలో 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగే డు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టు కుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వివిధ దేవాలయాల ఎదుట గ్రామ ప్రధాన కూడలిల లో మహిళలు నూతన వస్త్రాలు ధరించి ఎంతో సంబరంగా ఒకచోట చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో,,,,బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ...', 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. . తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అక్కడ మహిళలు ఒకరినొకరు పిండివంట లను తీపి వంట లను వాయినాలుగా ఇచ్చి పుచ్చుకున్నారు.

## ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

### బతుకమ్మలను నిమజ్జనం చేసి.. మహిళలకు ఫలహారాల పంపిణీ



ఎల్లారెడ్డిపేట బలగం టీవీ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగలో తొలి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు పండుగలో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం వేళల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు మహిళలు తరలివెల్లి సంప్రదాయాన్ని కొనసాగించారు.

### నిమజ్జనం అనంతరం ఫలహారాల పంపిణీ

బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు ఒకరికొకరు ఫలహారాలను పంపిణీ చేసుకుంటూ ఆప్యాయతను చాటుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ మహిళలతో కలిసి సంతోషంగా గడుపుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలు మహిళల మధ్య ఐక్యతను, పరస్పర స్నేహభావాన్ని మరింత బలోపేతం చేశాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. తరతరాలుగా వస్తున్న ఈ పండుగను మహిళలు ఎంతో భక్తితో జరుపుకుంటూ తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారు. పూలతో బతుకమ్మలను పేర్చడం నుంచి పాటలు పాడటం, నిమజ్జనం చేయడం వరకు ప్రతి కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఎల్లారెడ్డిపేట మండలంలోని గ్రామాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను నిర్వహించడంతో పల్లెల్లో పండుగ సందడి నెలకొంది. రానున్న రోజుల్లోనూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు.

## బతుకమ్మ ఘాట్ల వద్ద ఏర్పాట్లను పరిశీలన

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి..

### బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### అధికారులకు ఆదేశాలు..

బలగం టీవీ, సిరిసిల్ల:




తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలోని బతుకమ్మ ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జన ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పండుగ సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం సిరిసిల్ల పట్టణంలోని వివిధ వార్డుల్లో రూ. 32 లక్షల వ్యయంతో నూతన బతుకమ్మ ఘాట్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా సిరిసిల్ల పట్టణంతో పాటు విలీన గ్రామాల్లోని బతుకమ్మ ఘాట్ల వద్ద ప్రజల సౌకర్యార్థం రూ. 29.50 లక్షల వ్యయంతో వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అనంతరం కౌన్సిలర్ సభ్యులతో కలిసి బతుకమ్మ నిమజ్జన ఘాట్లను, వాటి పరిసర ప్రాంతాలను పరిశీలించి, చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి. ఖాదిర్ ఫాషా, విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్ సభ్యులు బింగి రాంబాబు, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, మామిడాల మహేష్, ఏఈ నరసింహస్వామి, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులో యువకుడి మృతి

- కేసు నమోదు. మృతిపై అనుమానాలు.. పోలీసుల దర్యాప్తు.

ఎల్లారెడ్డిపేట బలగం టీవీ

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని అవుసుల రామయ్య కుంట చెరువులో మోతే కిరణ్ (33) అనే యువకుడు మృతిచెందిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన మోతే ఎల్లయ్య (55) స్క్రాప్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన కుమారుడు మోతే కిరణ్ కూడా స్క్రాప్ వ్యాపారం చేసేవాడు. ఈ నెల 9వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన మోతే స్వామి, కంకణాల అంజి పని ఉందని చెప్పి కిరణ్‌ను వెంట తీసుకెళ్లారు. అదే రోజు సాయంత్రం 5 గంటల సమయంలో వెంకటాపూర్ శివారు లోని అవుసుల రామయ్య కుంట చెరువు కట్టపై కిరణ్‌కు చెందిన ద్విచక్రవాహనం, దుస్తులు, చెప్పులు, సెల్‌ఫోన్లు ఉన్నట్లు అతడి బంధువులకు సమాచారం అందింది. దీంతో కుటుంబ సభ్యులు చెరువు వద్దకు చేరుకుని పరిశీలించారు. కిరణ్ చెరువులో పడి ఉండవచ్చనే అనుమానంతో గాలింపు చేపట్టారు. శనివారం ఉదయం 7.45 గంటల సమయంలో కిరణ్ మృతదేహం లభ్యమైంది.

ఘటనకు ముందు రోజు కిరణ్‌తో పాటు మోతే స్వామి, కంకణాల అంజి ముగ్గురూ చెరువు సమీపంలో మద్యం సేవించినట్లు మృతుడి తండ్రి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనంతరం చెరువులో ఈతకు దిగడం వల్ల ప్రమాదం జరిగిందా? లేక మరేదైనా కారణం ఉందా? అనే అనుమానాలను వ్యక్తం చేశాడు. మృతుడి తండ్రి మోతే ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై ఎన్. రమేష్ తెలిపారు. యువకుడి మృతికి గల కారణాలు విచారణ అనంతరం



వెల్లడికానున్నాయి.

# జిల్లా సాధన కోసం 60 రోజుల పోరాటం..

- నేడు అదే కళాకారులకు గుర్తింపు కరువు!
- రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం పాటలు పాడి ఉద్యమానికి ఊపిరి పోసిన కళాకారుల ఆవేదన
- జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు కులేరి కిషోర్ కుమార్



బలగం టీవీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి:

రాజన్న సిరిసిల్ల జిల్లాను సాధించాలనే లక్ష్యంతో సాగిన ఉద్యమంలో కళాకారులు కీలక పాత్ర పోషించారు. జిల్లా ఏర్పాటు కోసం సాగిన పోరాటంలో తమ గొంతును ఆయుధంగా మలుచుకొని సుమారు 15 మంది కళాకారులు పాటల రూపంలో ప్రజల్లో చైతన్యం నింపుతూ ఉద్యమానికి అండగా నిలిచారు. సుమారు 60 రోజుల పాటు కళాకారులుగా పోరాటంలో పాల్గొని, జిల్లా సాధన ఆకాంక్షను తమ పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు కిషోర్ కుమార్ అన్నారు. అయితే జిల్లా ఏర్పడిన తర్వాత తమ కృషికి తగిన గుర్తింపు లభించడం లేదని జిల్లా కోసం పాటలు పాడిన కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు.

### పాటలతో ఉద్యమానికి ఊపిరి..

ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలన్నా ప్రజా ఉద్యమాల్లో కళాకారుల పాత్ర ఎంతో అన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమాల నేపథ్యంలో పాటలు ప్రజలను ఏకం చేయడంలో, ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించడంలో విశేష పాత్ర పోషించాయి. అదే స్ఫూర్తితో రాజన్న సిరిసిల్ల జిల్లా సాధన కోసం జరిగిన పోరాటంలోనూ కళాకారులు తమ గళాన్ని వినిపించారు. జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను పాటల ద్వారా ప్రజలకు వివరించి, ఉద్యమానికి తమ వంతు సహకారం అందించారు. 60 రోజుల పాటు సాగిన పోరాటంలో తమ సమయం, శ్రమను వెచ్చిస్తూ సిరిసిల్ల లోని ఉంటూ జిల్లా సాధనే లక్ష్యంగా ముందుకు సాగామని కళాకారులు గుర్తుచేసుకుంటున్నారు. నాడు ఉద్యమ వేదికలపై మారుమోగిన తమ పాటలు, ప్రజల్లో నింపిన ఉద్యమ స్ఫూర్తి ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయని వారు భావిస్తున్నారు.

### జిల్లా వచ్చింది.. కళాకారులకు గుర్తింపు ఏదీ?

ఎన్నో ఆకాంక్షలు, పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నప్పటికీ, జిల్లా సాధన కోసం పాటలు పాడిన కళాకారుల పరిస్థితిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని వారి ఆవేదన తెలియజేస్తోంది. జిల్లా ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేసిన కళాకారులను గుర్తించి, వారి సేవలను గౌరవించాల్సిన బాధ్యత సంబంధిత వర్గాలపై ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉద్యమ సమయంలో కళాకారుల పాటలు అవసరమయ్యాయని, జిల్లా సాధన కోసం వారు చేసిన కృషిని గుర్తించడం కూడా అంతే ముఖ్యమని కళాకారులు పేర్కొంటున్నారు. ఉద్యమాల్లో ముందుండి ప్రజలను చైతన్యపరిచిన కళాకారుల సేవలను విస్మరించడం బాధాకరమని వారు ఆవేదన చెందుతున్నారు.

### కళాకారుల సేవలను గుర్తించాలి..

జిల్లా సాధన కోసం పోరాడిన కళాకారుల వివరాలను సేకరించి, వారి సేవలను అధికారికంగా గుర్తించాలని వారు కోరుతున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో ఉద్యమ కళాకారులకు సముచిత గౌరవం కల్పించడంతో పాటు, వారి కళను ప్రోత్సహించేందుకు తగిన అవకాశాలు కల్పించాలని అభిప్రాయపడుతున్నారు. జిల్లా చరిత్రలో జిల్లా



సాధన ఉద్యమానికి, ఆ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు తగిన స్థానం కల్పించాలని జిల్లా సాధన కళాకారుల అధ్యక్షుడు కులేరి కిషోర్ కుమార్ కోరుతున్నారు. ప్రజల గొంతుకగా నిలిచి, పాటల ద్వారా ఉద్యమానికి బలాన్నిచ్చిన కళాకారుల సేవలను గుర్తించడం కేవలం గౌరవప్రదమైన చర్య మాత్రమే కాదు.. భవిష్యత్తులో సామాజిక ఉద్యమాల్లో కళాకారులు మరింత ఉత్సాహంగా పాల్గొనేందుకు ప్రోత్సాహం కూడా అవుతుంది. లిజిల్లా కోసం 60 రోజుల పాటు పోరాడిన కళాకారుల ప్రశ్న ఒక్కటే.. జిల్లా సాధనలో మా గొంతు వినిపించాం.. మా పాటలతో ఉద్యమానికి అండగా నిలిచాం.. మరి జిల్లా ఏర్పడిన తర్వాత మా సేవలకు గుర్తింపు ఎక్కడ? ఈ కళాకారుల ఆవేదనపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, జిల్లా సాధన ఉద్యమంలో కళాకారుల పాత్రను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని స్థానికంగా చర్చకు వస్తున్న అంశం.

# ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

### బతుకమ్మలను నిమజ్జనం చేసి..

### మహిళలకు ఫలహారాల పంపిణీ

ఎల్లారెడ్డిపేట బలగం టీవీ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగలో తొలి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు పండుగలో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం వేళల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు మహిళలు తరలివెల్లి సంప్రదాయాన్ని కొనసాగించారు.

### నిమజ్జనం అనంతరం ఫలహారాల పంపిణీ



బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు ఒకరికొకరు ఫలహారాలను పంపిణీ చేసుకుంటూ ఆప్యాయతను చాటుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ మహిళలతో కలిసి సంతోషంగా గడుపుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలు మహిళల మధ్య ఐక్యతను, పరస్పర స్నేహభావాన్ని మరింత బలోపేతం చేశాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. తరతరాలుగా వస్తున్న ఈ పండుగను మహిళలు ఎంతో భక్తితో జరుపుకుంటూ తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారు. పూలతో బతుకమ్మలను పేర్చడం నుంచి పాటలు పాడటం, నిమజ్జనం చేయడం వరకు ప్రతి కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఎల్లారెడ్డిపేట మండలంలోని గ్రామాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను నిర్వహించడంతో పల్లెల్లో పండుగ సందడి నెలకొంది. రానున్న రోజుల్లోనూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు.

## భూమి విక్రయం పేరుతో టీడీపీ ఎమ్మెల్సీకి రూ.25 లక్షల టోకరా!

### తమది కాని భూమిని తమదిగా నమ్మించి అడ్వాన్స్ వసూలు చేసిన తండ్రి, కొడుకు..

బలగం టీవీ, హైదరాబాద్:

భూమి విక్రయం పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్యను మోసం చేసి రూ. 25 లక్షలు అడ్వాన్స్‌గా వసూలు చేసిన ఘటన మాదాపూర్ ప్రాంతానికి సంబంధించి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లోని మాదాపూర్ 100 ఫీట్ రోడ్డులో తమకు 5.5 ఎకరాల భూమి ఉందని, దానిని విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని జూబ్లీహిల్స్‌లో నివాసం ఉండే ఏపీ ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్యను పేరూరు తులసిగోపాల్, అతని కుమారుడు గిరిధర్ నమ్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారి మాటలను నమ్మిన ఎమ్మెల్సీ భూమి కొనుగోలు కోసం రూ. 25 లక్షలను అడ్వాన్స్‌గా చెల్లించారు. అయితే, భూమికి సంబంధించిన అసలు పత్రాలను చూపించాలని ఎమ్మెల్సీ కోరగా, నిందితులు తప్పించుకుంటూ తిరిగినట్లు సమాచారం. దీంతో అనుమానం వచ్చిన రామచంద్రయ్య విచారించగా, సదరు భూమి




తులసిగోపాల్‌కు చెందినది కాదని తెలిసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బాధిత ఎమ్మెల్సీ పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భూమి పేరుతో జరిగిన మోసానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# వామపక్షాల ప్రదర్శన ఉద్రిక్తం

- మింటో రోడ్డుకు చేరిన వామపక్ష శ్రేణులు
- హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్ నుంచి ఉజ్వల ప్రదర్శన
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్
- పలువురికి గాయాలు



**హైదరాబాద్, అక్టోబర్ 10:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన ప్రదర్శన ఉద్రిక్తంగా మారింది. పోలీసుల నిర్బంధాలు, దాడులను ఎదుర్కొంటూ వందలాది మంది నాయకులు, కార్యకర్తలు మింటో రోడ్డుకు చేరుకున్నారు. ఈ క్రమంలో వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. దీంతో పలువురికి గాయాలయ్యాయి. సీపీఐ(ఎం) అధ్యయన కేంద్రం హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్ నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శనలో సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీపీఐ, ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మాణిక్ సర్కార్, సుభాషిణి అలీ, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, అశోక్ ధావలే, తపన్ సేన్, జితేంద్ర చౌదరి, ఆర్. అరుణ్‌కుమార్, విజూ కృష్ణన్, కె.బాలకృష్ణన్, మరియం ధావలే, యు. వాసుకి, కేంద్ర కమిటీ సభ్యులు ఎళమరం కరీం, ఏఆర్ సింధు, మీనాక్షి ముఖర్జీ, లోకానందం, ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు ఆదర్శ్ ఎం. సాజీ, సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు ప్రకాశ్ బాబు తదితరులు నాయకత్వం వహించారు. వీరి ప్రదర్శనను అడ్డుకునేందుకు సుర్జిత్ భవన్ ఎదుట ఉన్న ఇంద్రజిత్ గుప్తా మార్గ్‌లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోయింది. పోలీసుల చర్యలను ముందే ఊహించిన కార్యకర్తలు ఇంద్రజిత్ గుప్తా మార్గ్ నుంచి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పార్క్ లేన్‌లోకి వెళ్లారు. దీంతో పోలీసులు, భద్రతా సిబ్బంది ప్రదర్శనకారుల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కార్యకర్తలు పార్క్ లేన్ నుంచి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ వైపు పరుగులు తీశారు. ఈ సమయంలో ప్రదర్శన వెనుక ఉన్న కార్యకర్తలపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడ్డారు. మరోవైపు సుర్జిత్ భవన్‌లో ఉన్న నాయకులు, కార్యకర్తలపైనా పోలీసులు, భద్రతా సిబ్బంది లాఠీచార్జి చేశారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం ఎదుట నుంచి ప్రదర్శన ముందుకు సాగుతుండగా పోలీసు ఉన్నతాధికారులు సహా పలువురు అధికారులు వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. అయినా నాయకులు, కార్యకర్తలు ముందుకు కదలగా వారిని నిలువరించేందుకు పోలీసులు బస్సులను రంగంలోకి దించారు. రంజిత్ సింగ్ ఫ్లైఓవర్ కింద పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గానికి అడ్డంగా బస్సును నిలిపారు. అయినా పోలీసుల ప్రయత్నం ఫలించలేదు. అడ్డంగా నిలిపిన బస్సును దాటుకుంటూ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. బారికేడ్లను సైతం అధిగమించి మింటో రోడ్డుకు చేరుకున్నారు. ఉదయం 10.35 గంటలకు మింటో బ్రిడ్జి కిందకు చేరుకున్న ప్రదర్శనకారులను పోలీసులు అడ్డుకున్నారు. వారిపై తీవ్రంగా దాడి చేశారు. కార్యకర్తలను చితకబాదేందుకు సరిహద్దు భద్రతా సిబ్బందిని సైతం పోలీసులు వినియోగించినట్టు సమాచారం. అనంతరం ఉదయం 10.50 గంటలకు నాయకులు, కార్యకర్తలందరినీ అరెస్టు చేసి వేర్వేరు నిర్బంధ కేంద్రాలకు తరలించారు. మాణిక్ సర్కార్, జితేంద్ర చౌదరి, ఎలమరం కరీం, అశోక్ దావలే, యు.వాసుకీ, జి.రామకృష్ణన్ తదితరులను రాజీవ్ గాంధీ స్టేడియంకు తరలించారు.

## నలుగురు మాజీ ముఖ్యమంత్రుల అరెస్టు

సీఈసీ రాజీనామా కోరుతూ నిరసన తెలిపిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులను పోలీసులు అరెస్టు చేశారు. జంతర్ మంతర్ వద్ద సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళం ప్రతిపక్ష నాయకుడు పినరయి విజయన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ వద్ద సీనియర్ సీపీఐ(ఎం) నాయకుడు మాణిక్ సర్కార్(త్రిపుర) ను అదుపులోకి తీసుకున్నారు. సుర్జిత్ భవన్ నుంచి జంతర్ మంతర్ వరకు సాగిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. సౌత్ అవెన్యూలోని బస్ స్టాప్ వద్ద నిరసన తెలుపుతున్న తృణమూల్ కాంగ్రెస్ ఛైర్‌పర్సన్ మమతా బెనర్జీ (పశ్చిమ బెంగాల్)ని అరెస్టు చేశారు. లోధి హౌస్‌లోని తన నివాసం వెలుపల ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ)ను అరెస్టు చేశారు. వీరితో పాటు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, త్రిపుర ప్రతిపక్ష నేత జితేంద్ర చౌదరి కూడా అరెస్టయ్యారు.

## సీపీఐ(ఎం) ఎంపీ రహీం, ఎస్ఎఫ్ఐ కార్యకర్తల నిరాహార దీక్ష

సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఎకెజి భవన్) నుంచి జంతర్ మంతర్ వరకు మార్చ్ కు ఎంపీ ఎఎ రహీం, డీవైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హిమఘ్నరాజ్ భట్టాచార్య, ఎస్ఎఫ్ఐ అఖిల భారత ఉపాధ్యక్షురాలు ఐషీఘోష్ నాయకత్వంలో విద్యార్థి, యువత ఒక్కసారిగా కదంతొక్కారు. విద్యార్థి, యువతను అడ్డుకునేందుకు వందలాది మంది ఢిల్లీ పోలీసులు, భద్రతా సిబ్బంది మోహరించారు. దీంతో పోలీసులకు, విద్యార్థి, యువజన నేతలకు వాగ్వాదం చోటు చేసుకుంది. రాజ్యసభ ఎంపీ ఎఎ రహీం, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. నిరసనకారులను నిర్బంధించడానికి నాంగ్లోయ్ స్టేడియంను నిర్బంధ కేంద్రంగా మార్చారు. వారిని అదుపులోకి తీసుకున్న తరువాత కూడా పోలీసులు విద్యార్థులపై దాడి చేశారు. దీంతో ఢిల్లీ పోలీసుల అకృత్యాలకు నిరసనగా సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ ఎఎ రహీం నేతృత్వంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు నిరాహార దీక్ష చేస్తున్నారు. ఢిల్లీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పవన్ తోమర్ విద్యార్థినులతో దురుసుగా ప్రవర్తించడమే కాక, అరెస్టు చేసిన విద్యార్థుల నుంచి లాక్కున్న ఫోన్లను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాంగ్లోయ్ స్టేడియంలోనే నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఫోన్లను తిరిగి ఇచ్చేందుకు పోలీసులు అంగీకరించారు. అలాగే వారి పట్ల దురుసు ప్రవర్తనపై విచారణ జరుపుతామని హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు. ఉన్నతాధికారుల ప్రత్యక్ష జోక్యంతో ఈ సమస్య పరిష్కారమైంది. అనంతరం రహీం, విద్యార్థులు జాతీయ గీతం ఆలపించారు. ఈ ప్రదర్శనలో అరెస్టైన వారిలో సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు.... ఎంఎ బేబీ, పినరయి విజయన్, మాణిక్ సర్కార్, బృందా కరత్, సుభాషిణి అలీ, బీవీ. రాఘవులు, అశోక్ ధావలే, ఎంవి గోవిందన్, ఎ. విజయరాఘవన్, జితేంద్ర చౌదరి, కె. బాలకృష్ణన్, యు. వాసుకి, ఆర్. అరుణ్ కుమార్, విజు కృష్ణన్, మరియం ధావలే, జి. రామకృష్ణన్, ఈపి జయరాజన్, పుతలత్ దినేశన్, సిఎస్ సుజాత, పి. సతీదేవి, పికె శ్రీమతి టీచర్, ఎలమరం కరీం, కెకె శైలజ, థామస్ ఐజాక్, కెఎన్ బాలగోపాల్, టిపి.రామకృష్ణన్, పి. రాజీవ్, ఏఆర్ సింధు, అవధేష్ కుమార్, సుదీప్ దత్తా, పి. షణ్ముగం, జాన్ బ్రిట్టాస్, అనురాగ్ సక్సేనా, మీనాక్షి ముఖర్జీ, వి శివదాసన్, ఎఎ రహీం, హిమఘ్నరాజ్ భట్టాచార్య, సంజీవ్ కుమార్, ఆదర్శ్ ఎం సాజి, సృజన్ భట్టాచార్య, ఐషీ ఘోష్, శిల్పా సురేంద్రన్, సూరజ్ ఇలామాన్, గోపీనాథ్ రవీంద్రన్ ఉన్నారు. అలాగే సీజేపీ నాయకులు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ ర్యాంక్, రత్న సింగ్, సీపీఐ, ప్రకాష్ బాబు, రామకృష్ణ పాండే, నిషా సింధు, సుఖ్జిందర్ మహేసరి (ఎఐవైఎఫ్), దినేష్ శ్రీరంగరాజ్ (ఎఐఎస్ఎఫ్), విరాజ్ దేవాంక్ (ఎఐఎస్ఎఫ్), సీపీఐ (ఎంఎల్), దీపాంకర్ భట్టాచార్య, నేహా బోరా (ఎఐఎస్ఎ), ఆప్ నేతలు అరవింద్ కేజ్రీవాల్, తదితరులు ఉన్నారు.

# పీఎం ఈ విద్యా ఛానెళ్ల కోసం ఉపాధ్యాయులకు సాంకేతిక శిక్షణ..

- హైదరాబాద్‌లో నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాయులు - ప్రశంసాపత్రాల అందజేత..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతికత ఆధారంగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పీఎం ఈ విద్యా (PM eVidya) DTH ఛానెళ్ల కోసం పాఠ్యాంశాల రూప కల్పనపై ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 6 నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్‌లోని టీ-సాట్ (T-SAT) కార్యాల యంలో CIET-NCERT, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వ ర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యా యులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా స్క్రిప్ట్ రచన, స్టోరీబోర్డ్ రూపకల్పన, ప్రీ-ప్రొడక్షన్, ప్రొడక్షన్, పోస్ట్-ప్రొడక్షన్ ప్రక్రియలపై చీజజు=ఌ ప్రొఫెసర్లు, నిపుణులు అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులచే స్వయంగా విద్యా వీడియోలను రూపొందించి, బోధనలో సాం కేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించే విధానాలను అభ్యసింపజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి చందుర్తి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కాపిల్ల నరేష్, జోగాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మేడికాల అంజయ్య, తిమ్మా పూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో SCERT తెలంగాణ డైరెక్టర్ గాజర్ల రమేష్, టీ-సాట్ సీఈఓ వేణుగోపాల్, తెలంగాణ పీఎం ఈ విద్యా కోఆర్డినేటర్ కోమల్ అరోరా చేతుల మీదుగా పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ శిక్షణ ద్వారా డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి ఆకర్షణీయమైన, నాణ్యమైన బోధనా వీడియోలను రూపొందించడంతో పాటు, రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్యను మరింత చేరువ చేయడానికి ఉపాధ్యాయులకు అవసరమైన నైపుణ్యాలు లభించాయని పేర్కొన్నారు.

# ఉద్యమకారుడి కుటుంబానికి కేటీఆర్ అండ

- బీఆర్ఎస్ తరఫున 10 లక్షల ఆర్థిక సాయం
- జనార్ధన్ కుటుంబానికి కేటీఆర్ ఫోన్ చేసి హామీ
- ఎఫ్‌డీలు అందజేసిన సత్యవతి, రెడ్యానాయక్



**హైదరాబాద్, అక్టోబర్ 10 దంతాలపల్లి:** ఉద్యమకారుడి కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఇటీవల యజమానిని కోల్పోయి వీధినపడ్డ సదరు కుటుంబాన్ని ఆదుకుంటానని ఇచ్చిన హామీ మేరకు రూ.10 లక్షలు అందజేశారు. అంతేగాక ఫోన్‌చేసి అన్ని విధాలా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. బీఆర్ఎస్ సర్కార్ రాగానే ప్రభుత్వ ఉద్యోగం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఈదురు జనార్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, తల్లి ఉన్నారు. వీరికి కనీసం ఇల్లు కూడా లేకపోవడంతో టెంట్ కిందనే ఉంటున్నారు. విషయం తెలుసుకున్న కేటీఆర్.. మృతుడి కుటుంబ వివరాలు తెలుసుకుని అండగా ఉంటామని ట్విట్టర్ వేదికగా హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శనివారం పార్టీ తరఫున రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారు. జనార్ధన్ ముగ్గురి కూతుళ్లకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు శనివారం మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, డీఎస్ రెడ్యానాయక్, మాజీ ఎంపీ కవిత పెద్దముప్పారం వెళ్లి జనార్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.9 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లతోపాటు మృతుడి సతీమణి మల్లికకు రూ.లక్ష నగదు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఫోన్ చేసి జనార్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మన ప్రభుత్వం వచ్చాక మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సత్యవతి రాథోడ్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న గుజ్జ దీపికా యుగంధర్ రావు





**హైదరాబాద్, అక్టోబర్ 10:** తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో ఆడపడుచులకు ఎంగిలిపువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పి చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు. వారు మాట్లాడుతూ ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడపడుచులకు పండుగ శుభాకాంక్షలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలకు నేటి నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. మన తెలంగాణ సాంప్రదాయాల ప్రకారం ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చొని మేము సైతం అంటూ ఆటపాటలతో బతుకమ్మను చెరువుల వద్ద ప్రతిరోజు బతుకమ్మ పాటలతో నైవేద్యాలతో సమర్పించి లాస్ట్ కు చెరువులో నిమజ్జనం చేసి బతుకమ్మకు వందనం అంటూ వెళ్లి రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోవిచ్చేసిన మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చూసుకోవాలని ప్రతి గ్రామంలోని గ్రామ సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు మండల అధికారులు సూచనల మేరకు అన్ని గ్రామాలలోని చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లను శుభ్రం చేసి ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ ఉత్సవాలకు ముస్తాబు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మహిళ నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీల కు ఎంగిలిపువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ ప్రతీక బతుకమ్మ



- మండలంలో ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు...
- తెలంగాణ సాంప్రదాయంలో తొమ్మిది రోజులు బతుకమ్మ పూల సందడి..

**హైదరాబాద్, అక్టోబర్ 10:** తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఈరోజు సద్దుల బతుకమ్మ మొదటి రోజు ప్రారంభంలో ప్రతి గ్రామంలోని గ్రామ సర్పంచులు గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ లను పేర్చుకొని సందడిగా ప్రతి గ్రామంలోని చెరువు గట్ల వద్ద ఆటపాటలతో మహిళలు రంగురంగుల చీరలతో రకరకాల పూల బతుకమ్మలతో ఆటపాటలు,కోలాటాలతో సంబరాలు. మండలంలోని అన్నారం గ్రామంలో సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, బాపన్ భాయ్ తండా సర్పంచ్ బికోజి ఆధ్వర్యంలో బండ రామారం కోరుకొప్పుల నరేష్,సర్పంచ్ దేవుని గుట్ట తండా గ్రామంలో గుగులోత్ స్వాతి, సర్పంచ్ గొట్టిపర్తి గ్రామంలో చిలుకల మంజుల,గుడి తండా గుగులోత్ ఝాన్సీ, కరివిరాల మోర సత్తయ్య,కాశి తండా పూలమ్మ, రామన్నగూడెం రాజేష్ కుమార్. రావుల పెల్లి మనోజ్. రావులపల్లి ఎక్స్ రోడ్డు జ్యోతి . సంగెం సర్పంచ్ మల్లేష్. సింగారం తండా గుగులోత్ సుధాకర్, సూర్య తండా గుగులోతు బాజుబాయ్. తుంగతుర్తి సాయిబాబా. తూర్పు గూడెం దాసరి ఐలమ్మ శ్రీనివాస్,వెలుగుపల్లి అశ్విని,వెంపటి తప్పెట్ల ఎల్లయ్య. ఈ మండలంలోని అన్ని గ్రామాలలో ఎంగిలిపు బతుకమ్మను గ్రామ ప్రజలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

